

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
మంగళవారం 8 ఏప్రిల్ 2025 7 పేజీలు



## రైతులకు ఎలాంటి
# ఇబ్బందులు కలగకుండా చూడాలి

### - ధాన్యం కొనుగోలు కేంద్రాలపై సమీక్ష జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రైతులకు రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సన్గ్వాన్ అన్నారు.కలెక్టరేట్ కార్యాలయం నందు సోమవారం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రాల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ రబీ సీజన్ లో ధాన్యం సేకరణకు 446 కేంద్రాలకు గాను ఐకెపి 15, పి.ఏ.సి.ఎస్ 153 కేంద్రాలను ఏర్పాటు చేశామని మిగిలిన 278 కేంద్రాలను వెంటనే ప్రారంబిచుటకు అధికారులు చర్యలు చేపట్టాలి అని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ అధికారులు పూర్తి సమన్వయంతో పని చేస్తూ కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలనీ అయన కోరారు. అదే విధంగా అకాల వర్షాలను దృష్టి లో ఉంచుకొని కేంద్రాలలో తగినన్ని టార్పాలిన్ లను ఏర్పాటు చేయాలనీ మార్కెటింగ్ శాఖ వారికి సూచించారు. ఇప్పటి వరకు 271 రైతుల నుండి 2958 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని అలాగే 45 లక్షల నగదును 31 రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేశామని అన్నారు. ప్రతి రైతుకు



24 గంటల్లో డబ్బులు తమ బ్యాంక్ ఖాతాలో పడేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలను పరిష్కరించాడానికి జిల్లా కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ 08468-220051 ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, డి సి ఎస్.ఓ మల్లిఖార్జున బాబు, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారిణి రమ్య, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి శ్రీనివాస్ మరియు సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ
# చారిత్రాత్మకమైన నిర్ణయం

### - ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ అలీ షబ్బీర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకానికి మాచారెడ్డి మండల కేంద్రంలోని దళితవాడలో సన్నబియ్యం కార్యక్రమాన్ని పంపిణీ చేశారు.మహమ్మద్ అలీ షబ్బీర్ చేతులమీదుగా ప్రారంభించారు. మాచారెడ్డి గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా పేదలకు అందించే ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి హాజరై, అధికారులు, ప్రజాప్రతినిధుల తో కలిసి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసి దళితులతో సహపంక్తి భోజనం చేసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్. సన్న





బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉంది.ఈరోజు నేను పుట్టిన గ్రామంలో దళితుని ఇంట్లో అన్నం తింటుంటే నా సొంతింట్లో తిన్నట్టు అనిపిస్తుంది.సన్నబియ్యం పంపిణీతో పేదవాడి కుటుంబం ఆనందంతో పెద్దోలు తినే బియ్యం పేదోలు తింటున్నారు. రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకే సన్నబియ్యం (మిగతా 2లో)

## ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు
# హామి నెరవేరింది

### - బస్టాండ్ కు 33 లక్షల రూపాయలు మంజూరు

**సూర్య, నాగిరెడ్డిపేట్**

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో తెలుగు గ్రామీణ క్రాంతి పథకం కింద 1992 లో ఈ బస్టాండ్ ను నిర్మించారు. ఈ ఆర్టీసి బస్టాండ్ శిథిలావస్థకు చేరుకోవడంతో, మదన్ మోహన్ రావు తాను ఎమ్మెల్యేగా గెలిస్తే మండల కేంద్రంలో బస్టాండ్ ను నిర్మిస్తానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నాగిరెడ్డి పేటలో ఎన్నికల ప్రచారంలో (మిగతా 2లో)





# కల్తీ కల్లుతో పలువురికి అస్వస్థత

**సూర్య- బాన్సువాడ**

కల్తీ కల్లు తాగి పలువురు అసస్వతకు గురైన ఘటన గురువారం చోటుచేసుకుంది. బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండలం అంకోల్ తండా, దామరంచ, అంకోల్, దుర్కి గ్రామాలలో కల్లు తాగిన పలువురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. స్థానికులు హుటాహుటిన బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో ముగ్గురు బాధితులు చికిత్స పొందుతున్నారు. బాధితుల (మిగతా 2లో)



## ప్రజావాణిలో సత్వరమే
# సమస్యలు పరిష్కారం

**సూర్య ఇందూర్**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 70 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన (మిగతా 2లో)



# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమైన నిర్ణయం

(మొదటి పేజి తరువాయి)

పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ పథకం పేద ప్రజల కడుపు నింపడానికే 80 శాతానికి పైగా బడుగు, బలహీన, దళిత, గిరిజన, మైనారిటీ నిరుపేద ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని సూచించారు.సన్నబియ్యం సరఫరాలో ఎలాంటి అవకతవకలు జరగనివ్వొద్దు. గోదాముల నుంచి బియ్యం రవాణా, రేషన్ షాపుల నుంచి లబ్ధిదారులకు పంపిణీ చేయడంలో ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిచేయాలి అని అధికారులను ఆదేశించారు.ప్రజల నుంచి ఏమైనా ఫిర్యాదులుంటే పరిష్కరించాలి. ప్రతి లబ్ధిదారుడికి సన్నబియ్యం చేరేలా చర్యలు తీసుకోవాలి. డీలర్లుగానీ, అధికారులు గానీ ఏమైనా అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు.బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.కోట్లు పెట్టి దొడ్డు బియ్యం పంపిణీ చేసిన అది పక్కదారీ పట్టింది.ఇప్పుడు రూ.13వేల కోట్లు వెచ్చించి 30 లక్షల టన్నుల సన్న బియ్యాన్ని పేదలకు అందిస్తున్నామన్నారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ, సభ్యుల నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, అర్హులైన పేదలందరినీ లబ్ధిదారులుగా నమోదు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ . ఆర్డీవో. ఎమ్మార్వో ఎంపీడీవో. అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మాచారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ . ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ. ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు విని యోగించుకోవాలని కోరారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని, పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం



కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని అన్నారు. సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించిందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బం దులు కలుగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యే క దృష్టి సారించాలన్నారు. రైతులకు గన్ని సంచుల కొ రత, ఇతరత్రా సమస్యలు లేకుండా ప్రభుత్వం చూస్తుంది అన్నారు. ఈ కొనుగోలు కేంద్రాలను రైతుల ప్రయోజనం కోసం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అదనపు కలెక్టర్ ఈ విక్టర్ కామారెడ్డి ఆర్డీవో మార్కెడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టును పరామర్శించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని మాగి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గుర్రపు వెంకటేశను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సోమవారం సాయం త్రం పరామర్శించారు. మాగి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు గుర్రపు వెంకటేశం గత నెల రోజుల క్రితం ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో ఆయన గాయపడ్డారు. విషయం తెలుసుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సోమవారం సాయంత్రం మాగి గ్రామంలో సీనియర్ పాత్రికేయుని ఇంటికి వెళ్లి ఆయన యోగక్షేమాలను, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, సీనియర్ నాయకులు గుర్రపు శ్రీనివాస్, వెంకట్రాంరెడ్డి,రాజారాం, ప్రజా పండరి, అనీష్, గంగారాం, జమీల్, లతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## ఆకట్టుకున్న ఆర్మీ పారా గ్లైడింగ్ విన్యాసాలు

**- పారామోటర్ ఎక్స్ పెడిషన్ యాత్రకు స్వాగతం పలికిన అదనపు కలెక్టర్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం సాయంత్రం ఆర్మీ అధికారుల నేతృత్వంలో నిర్వహించిన పారా గ్లైడింగ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. 250వ ఏఓసీ కార్ప్స్ డే ను పురస్కరించుకుని సికింద్రాబాద్ ఆర్మీ కంటోన్మెంట్ ఆధ్వర్యంలో పారా మోటార్ ఎక్స్ పెడిషన్ -2025 పేరుతో యాత్రను చేపట్టారు. దేశ రాజధాని ఢిల్లీ నుండి ప్రారంభం అయిన ఈ యాత్ర ఆగ్రా, కాన్పూర్, ఝాన్సీ, సాగర్, జబల్పూర్, పుల్గాం ల మీదుగా సాగుతూ, సోమవారం సాయంత్రం నిజామాబాద్ నగరానికి చేరుకుంది. ఈ యాత్రకు జిల్లా యంత్రాంగం తరపున అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీ.జీ కళాశాల మైదానంలో సికింద్రాబాద్ ఆర్మీ కంటోన్మెంట్ లెఫ్టినెంట్ కల్నల్ అమృత్ నేతృత్వంలో నిర్వహించిన పారా గ్లైడింగ్ విన్యాసాలు అలరింపజేశాయి. ఎన్.సీ.సీ క్యాడెట్లకు, యువతీ యువకులకు పారా గ్లైడింగ్ పట్ల ప్రయోగాత్మకంగా అవగాహన కల్పిస్తూ, ఆసక్తిని పెంపొందింపజేశారు. ఈ యాత్రకు స్వాగతం పలికిన వారిలో డీ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, పోలీసు అధికారులు, ఎన్.సీ.సీ అధికారులు ఉన్నారు.

## 9 గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.

**సూర్య, నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూ ర్ , మాల్ తుమ్మెద సొసైటీల ఆధ్వర్యంలో 9 గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం సొసైటీల అధ్యక్షులు గంగారెడ్డి, నర్సింలు ప్రారంభించారు. తాండూర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏడు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సొసైటీ పరిధిలోని తాండూర్, రాఘవపల్లి, జప్తి జానకంపల్లి, బొల్లారం, మెల్ల కుంట తండా, ఆత్మకూర్, జలాల్ పూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మాల్తుమ్మెద సొసైటీ ఆధ్వర్యంలో రెండు గ్రామాలలో చీనూర్, వాడి. గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు, రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సొసైటీల అధ్యక్షులు గంగారెడ్డి, నర్సింలు కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రేడ్ క్వింటాల్ ధాన్యానికి రూ" 2320,బీ గ్రేడ్ ధాన్యానికి రూ " 2300, సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ చెల్లిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాంరెడ్డి, మానిటరింగ్ అధికారి నర్సింలు, సివిల్ సప్లై డిటి సురేష్, ఏవో సాయి కిరణ్, సొసైటీల సీ ఈ వోలు సందీప్, చంద్ర మురళి, వైస్ చైర్మన్ బాబురావు డైరెక్టర్లు సంగయ్య, సిద్ధిరంరెడ్డి, నాగేశ్వర్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సిద్దయ్య, ,నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ముప్కాల్ లో బడి బాట

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం సోమవారం రోజు ముప్కాల్ మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.గంగారాం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడిబాట కార్యక్రమం చేపట్టాలని సూచిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. అందులో భాగంగా మా పాఠశాల అధ్యాపక బృందం తీసుకున్న సమిష్టి నిర్ణయం పట్ల 2025-26 ఈ విద్య సంవత్సరంలో మరింత విద్యార్థుల సంఖ్య పెంచాలని ముందస్తుగానే బడిబాట కార్యక్రమంను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల తీసుకున్న నిర్ణయాన్ని గ్రామస్తులు, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముప్కాల్ పాఠశాల అధ్యాపక బృందం గుండోజి నరేంధర్, కొంగ్రు నవీన్, పావని తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లుతో పలువురికి అస్వస్థత

(మొదటి పేజి తరువాయి)

మెడ వంకర్లు తిరిగిపోవడం, చిత్ర విచిత్రంగా ప్రవర్తిస్తుండడంతో కుటుంబ సభ్యులుభయాందోళనకు గురయ్యారు. కల్లు తాగిన వారు నాలుక తిమ్మిర్లు వచ్చి మాట్లాడలేకపోతున్నారు. కొందరి పరిస్థితి విషమంగా ఉండడంతో నిజాంబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కల్లు శాంపిల్స్ సేకరిస్తున్నామని, పూర్తి వివరాలు దర్యాప్తు తర్వాత తెలియజేస్తామని ఎక్సైజ్ సీఐ యాదగిరి రెడ్డి తెలిపారు.

## ప్రజావాణిలో సత్వరమే సమస్యలు పరిష్కారం

(మొదటి పేజి తరువాయి)

ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు హామి నెరవేరింది.

(మొదటి పేజి తరువాయి)

భాగంగా మండల ప్రజలకు హామీ ఇచ్చారు. తాను ఇచ్చిన హామీలో భాగంగా శిథిలావస్థలో ఉన్న నాగిరెడ్డిపేట బస్టాండ్ మరమ్మత్తుల కోసం 33 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. ప్రస్తుతం ఆర్టీసీ బస్టాండ్ మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యా యన్నారు. బస్టాండుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు 33 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం తో మండల ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ఎమ్మెల్యే.

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,**



అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నెరవేం స్తున్నారు. నాగిరెడ్డిపేట ఆర్టీసీ బస్టాండ్ కోసం 33 లక్షల రూపాయలను మంజూరు చేసి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీని ఎమ్మెల్యే నిలబెట్టుకున్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చురుగ్గా కొనసాగుతున్నాయి.

## మాజీ ఎంపీటీసీ పెమ్లి బాయి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల బంజారా సంఘం అధ్యక్షుడు గన్ను నాయక్ తల్లి బోనాల్ మాజీ ఎంపిటీసీ కేతావత్ పెమ్లి బాయి 75 అనారోగ్యంతో మృతి చెందారు.ఆమె పార్థివ దేహానికి సోమవారం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పూలమాల వేసి నివాళులు అర్పించిచారు.విషయం తెలుసుకున్న ఆయన బోనాల్ తండాకు వెళ్లి గన్ను నాయక్ ను కుటుంబాన్ని పరామర్శించిన ఓదార్చి ధైర్యం చెప్పారు.వీరి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దివిటి రమేష్,షెట్పల్లి మాజి ఎంపిటిసి రూప్ సింగ్ బిఆర్ఎస్ నాయకులు ముదాం సాయిలు, నర్సింలు,మైపాల్ రెడ్డి,తండా పెద్దలు దేశ్యనాయక్, వసిరాం,తదితరులు ఉన్నారు.

## వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి: ఎంఈఓ

**సూర్య- బిక్కనూర్**



ఈనెల 9వ తేదీ బుధవారం నుండి ఒకటవ తరగతి నుండి 9వ తరగతి వరకు నిర్వహించనున్న వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి చెప్పారు. సోమవారం మండల విద్యా వనరుల కార్యాలయంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన పూర్తి వివరాలను ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి శ్రీనాథ్, పిడి నరసింహారెడ్డి, సి ఆర్ పి వైద్య సంపత్, మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లోని

# అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

### - అదనపు కలెక్టర్‌కి PDSU వినతి

**సూర్య ఇందూరు**

పీ.డీ.ఎస్.యు.(PDSU) ఆధ్వర్యంలో బాసర జోన్ 2 పరిధిలో నిజామాబాద్ జిల్లాలో కంజర, ధర్మారం (B) పాఠశాలల్లో కంప్యూటర్ టీచర్ల (ICT) ల అక్రమ నియామకాలపై, జోనల్ ఆఫీస్ కేంద్రంగా డిప్యూటేషన్‌లో వచ్చిన ఔట్సోర్సింగ్ డీఈవో (డాటా ఎంట్రీ ఆపరేటర్) రంజిత్ అవినీతిపై విచారణ చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా PDSU జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ,గత నవంబర్ 2024 లో ఔట్ సోర్సింగ్ కంప్యూటర్ టీచర్ల డిప్యూటేషన్ రద్దయినా కూడా కంజర పాఠశాలలో కంప్యూటర్ టీచర్ (ICT) నాగరాజుని ఔట్ సోర్సింగ్ నుండి హానరోరియంలోకి మార్చి విద్యార్థులకు తీవ్రనష్టం చేస్తున్నారన్నారు. సంవత్సరం పైగా పాఠశాలకి గైర్హాజరు కావడం, వచ్చినా విద్యార్థులకు కంప్యూటర్ క్లాసులు బోధించకుండా, నిబంధనలను ఉల్లంఘిస్తూ సంవత్సరం తరువాత మళ్ళీ అదే పాఠశాలలో డిప్యూటేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. డిప్యుటేషన్ అనుమతి ఇచ్చిన ప్రిన్సిపల్ పైన, అనుమతి ఇచ్చిన అధికారులపైన కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల డిప్యూటేషన్ రద్దు అయినప్పటికీ నాగరాజును పనిచేసే పాఠశాలకు పంపించకుండా, మళ్లీ అదే కంజర పాఠశాలలో ICT నాగరాజుని ఔట్ సోర్సింగ్ నుండి హానరోరియంకి మార్చి, నిబంధనలకు విరుద్ధంగా



పనిచేయడానికి అనుమతి ఎందుకు ఇచ్చారన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ సబ్జెక్ట్ బోధించకుండా అక్రమంగా అక్కడ కొనసాగుతున్న వెంటనే విధుల నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. దీనికి సహకరించిన బాన్సువాడ గురుకుల పాఠశాల నుంచి డిప్యూటేషన్‌లో జోనల్ ఆఫీస్‌లో పనిచేస్తున్న డీఈఓ రంజిత్‌ను విధులనుంచి తొలగించాలని, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో గ్రూప్ 4 ఫలితాల తర్వాత గురుకుల విద్యాసంస్థల్లో జూనియర్ అసిస్టెంట్ల నియామకాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జోనల్ ఆఫీస్ ఉన్నటువంటి ధర్మారం (B) పాఠశాలలో కూడా కొత్త ఉద్యోగులు రావడం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆ పదవిలో నుంచి వెళ్లాల్సి రావడం సహజమే అయిన ఇన్చార్జి ప్రిన్సిపల్ స్వలాభం కోసం అక్కడ ఉన్న అడిషనల్ డీఈవో ప్రవీణ్ ని కాపాడడం కోసం అక్కడే పనిచేస్తున్న కంప్యూటర్ టీచర్ (ICT పాఠశాలకి నాలుగు కిలోమీటర్ల దూరంలో తన నివాసం ఉన్నప్పటికీ) అపూర్వ మేడంని ఒక మహిళ అని కూడా చూడకుండా 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న తాడ్కోల్ గురుకుల పాఠశాలకి పంపించడం అక్రమమైందన్నారు. ఏఅక్రమాలు జరగకుండానే ఏ విధి విధానాలు లేకుండానే, అడిషనల్ డీఈఓ ప్రవీణ్ ని కంప్యూటర్ టీచర్ (ICT) గా మార్చడం సొసైటీ విలువలకే విరుద్ధమైనదిగా భావించి దానికి కారణమైన ప్రిన్సిపాల్ ని, అనుమతి ఇచ్చినపై అధికారులను తక్షణమే విదుల నుంచి తొలగించాలని, దీని వెనుక ఉండి నడిపించిన డిప్యటేషన్ లో జోనల్ ఆఫీస్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ డిఈఓ రంజిత్‌ని తక్షణమే విడుదల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ కంప్యూటర్ టీచర్ (ICT) ల డిప్యూటేషన్ రద్దు అయిన దాదాపు నెల తరువాత ధర్మారం (బి) ICT ప్రవీణ్ నియమకాన్ని చేయడం ఇంకా సొసైటీ నియమావళికి విరుద్ధమైనదిగా భావించి దానికి కారణమైన అందరిపై చర్యలు తీసుకుని వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.జోనల్ ఆఫీసుల్లో గ్రూప్ 4 ఉద్యోగులను నియమించాలని, జోనల్ 2 ఆఫీస్‌లో పనిచేసే డీఈఓ(డాటా ఎంట్రీ ఆపరేటర్) రంజిత్ వచ్చినప్పటినుండి ఇప్పటివరకు ప్రతిబిల్లుపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కంప్యూటర్ టీచర్లను విద్యార్థులకు పాఠాలు బోధించే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠాలు బోధించని కంప్యూటర్ టీచర్లను విధులనుండి తొలగించాలన్నారు. పాఠశాల విద్యార్థుల నుండి సమస్యలను తెలుసుకోవడానికి, ప్రతి పాఠశాలలో సజెషన్ బాక్సును ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమంలో PDSU నాయకులు భాను ప్రియ, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడండి

### - CPI-ML మాస్ లైన్ జిల్లా నాయకులు CH. సాయన్న

**సూర్య ఇందూరు**

దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్, బిజెపి పార్టీ అనుసరిస్తున్న మతోన్మాద పాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా రేపు జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ రోజు మోపాల్. సిర్పూర్ లో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు CH. సాయన్న మాట్లాడుతూ దేశంలో మూడవసారి అధికారాన్ని చేపట్టిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఒకవైపు రైతులు ఎంఎస్పి చట్టం



కోసం ఉద్యమిస్తుంటే, మరోవైపు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలని. కార్మికుల భద్రత కోసం. వేతనాల పెంపు కోసం ఉద్యమిస్తుంటే, కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుదన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగం పెద్ద ఎత్తున ఆందోళన చేసిన ఫలితంగా మోడీ సర్కార్ రాతపూర్వకంగా హామీ ఇచ్చి కూడా రైతాంగ సమస్యలు అమలుకు పూనుకోలేదు రైతుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించకపోగా ఆందోళన చేస్తున్న రైతులపై రైతు నాయకులపై తీవ్ర నిర్బంధం ప్రయోగిస్తున్నారని కార్మికుల పట్ల రైతుల పట్ల నిరంకుశంగా పాసిస్ట్ విధానాలు అమలు చేస్తున్నారని మోడీ ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్లకు అనుకూలంగా మారిందని మతరాజకీయాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చు పెడుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ఆందోళన కార్యక్రమాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.

## హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నుండి సోమవారం తెల్లవారుజాము వరకు భజన కార్యక్రమం శ్రీహనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రెసిడెంట్ బొల్లారం వెంకట్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల నర్సారెడ్డి, హనుమాన్ భజన మండలి అధ్యక్షుడు కందడి బాల్ రెడ్డి, అఖిలపక్ష నాయకులు చంద్రారెడ్డి, రమేష్ రెడ్డి, రెడ్డి సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిజిహెచ్‌లో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

### - జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ ఫరీదా బేగం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ




సందర్భంగా జిజిహెచ్ సూపర్డెంట్ డాక్టర్ ఫరీదా బేగం మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ప్రారంభాలు ఉండాలని ఆరోగ్యకరమైనటువంటి ఆహార పదార్థాలు తీసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. గర్భిణీ స్త్రీలు బలమైన ఆహారం తీసుకుంటేనే వారి అలవాట్లు బాగుంటాయాన్ని ఆమె అన్నారు. గర్భిణీ స్త్రీలు ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో గర్భిణీ స్త్రీలు ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో ఈ సందర్భంగా వివరించడం జరిగింది. గర్భిణీ స్త్రీలు తగు జాగ్రత్తలు తీసుకుంటే రాబోయే పిల్లల భవిష్యత్తుకు చాలా బాగుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ యాదగిరి, హెచ్ఓడి డాక్టర్ వెంకట్, జనరల్ మెడిసిన్ డాక్టర్ కళ్యాణ్ శ్రీనివాస్, నర్సింగ్ సూపర్డెంట్, 1 గ్రేడ్ 2 నర్సింగ్ ఆఫీసర్స్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి

### - న్యాయమూర్తి భార్గవి

**సూర్య-బాన్సువాడ**



రాజీ మార్గం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని, సులభంగా తక్కువ ఖర్చుతో న్యాయసేవలు అందించడమే లక్ష్యమని బాన్సువాడ మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి భార్గవి అన్నారు. సోమవారం బాన్సువాడ మున్సిపాలిటీ కార్యాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి, కోర్టు బయటే రాజీమార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడానికి కమిటీ సభ్యులు సహకరిస్తారన్నారు. ఈ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రజలకు మెరుగైన న్యాయ సేవలు అందించడంతో పాటు, కోర్టులపై భారాన్ని కూడా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, సీఐ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ పనులను పరిశీలించిన డిపిఓ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో కొనసాగుతున్న పారిశుద్ధ పనులను డిపిఓ మురళి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని తడి పొడి చెత్తను వేరువేరుగా చేసి కంపోస్ట్ షెడ్డుకు తరలించాలని సూచించారు. అంతకుముందు గ్రామపంచాయతీని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఇంటి పన్ను నీటి పన్నుల వివరాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, పారిశుద్ధ కార్మికులు ఉన్నారు.

## కమ్యూనిటీ మీడియేషన్ వాలెంటర్స్ కార్యాలయం ఏర్పాటు

**సూర్య రాజంపేట**



తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కామారెడ్డి సహకారంతో రాజంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో కమ్యూనిటీ మీడియేషన్ వాలెంటర్స్ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యాలయాన్ని ఎంపీడీఓ రఘురామ్.రాజంపేట ఎస్ఐ పుష్పరాజ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ స్థాయిలోనే చిన్న చిన్న సమస్యలు, కుటుంబ సమస్యలు, పొరుగువారి మధ్య కలహాలు వంటి వివాదాలను పరిష్కరించుకునేలా ఈ కార్యాలయం ఉపయోగపడుతుందని తెలిపారు. ఇకపై పోలీస్ స్టేషన్ లేదా కోర్టులకు వెళ్లకుండా మీడియేషన్ ద్వారా శాంతియుత పరిష్కారానికి ఈ కేంద్రం దోహదపడుతుందని తెలిపారు.రాజంపేట ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యాలయం ద్వారా సమాజంలో సౌహార్దతా వాతావరణం నెలకొల్పవచ్చని పేర్కొంటూ, ఈ అవకాశాన్ని అందించిన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ ఎన్.అశోక్ కమ్యూనిటీ మీడియేషన్ వాలెంటర్స్ వీ.సిద్ది రాములు, ధరావత్ శంకర్,గ్రామ పంచాయతీ సిబ్బంది, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాలికల వసతిగృహం ఆరోగ్య శిబిరం

**సూర్య రాజంపేట**



కేజీబీవి బాలికల వసతి గృహంలో ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు రాజంపేట వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు. ఈమె మాట్లాడుతూ 48 మంది బాలికల వైద్య పరీక్షలు నిర్వహించి 42 మంది విద్యార్థులకు మందులు అందజేశారు. అనంతరం ఆరోగ్యంపై అవగాహన కల్పించమన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మంజూర్, శ్రీలత ఏఎన్ఎం, హాస్టల్ స్టాఫ్ నర్స్ పాలుగోన్నారు.

## ఆకట్టుకున్న కుస్తీ పోటీలు

**సూర్య-బాన్సువాడ**

బాన్సువాడ మండలంలోని సోమేశ్వర గ్రామంలో సోమవారం నిర్వహించిన కుస్తీ పోటీలు ఆకట్టుకున్నాయి. శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకొని టెంకాయతో ప్రారంభమైన కుస్తీ పోటీలు రూ.2,500 కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. చుట్టుపక్కల మండలాల నుంచి మల్ల యోధులు వచ్చి కుస్తీ పోటీల్లో పాల్గొన్నారు. కుస్తీ పోటీలు తిలకించడానికి సోమేశ్వర గ్రామస్తులతో పాటు బాన్సువాడ పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. కార్యక్రమంలో నాయిని మొగులయ్య, గులిపల్లి మొగులయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాయ్ పూలే 199వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్



**సూర్య కామారెడ్డి టౌన్ 01**

జిల్లాలో గల బి.సి.సంఘాల నాయకులు , ఎస్సీ మరియు వివిద విద్యార్థి సంఘాల ప్రతినిదులు తో మహాత్మ జ్యోతి భాయ్ పూలే గారి 199 వ జయంతి మహొత్సవ ఏర్పాటుకు సంబంధించి మధ్యాహ్నం3 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం (%×ణుజ%) హాల్, కామారెడ్డి నందు నిర్వహించారు. ఈ సమావేశంలో మహాత్మ జ్యోతిబాయ్ పూలే 199వ జయంతి ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన కార్యక్రమాలు, ఏర్పాట్లు, అధికారిక సమన్వయం, అలాగే బి . సి సంఘాల భాగస్వామ్యం ఎస్సీ సంఘాల భాగస్వామ్యంతదితర అంశాలపై చర్చించారు. జిల్లాలోని అన్ని బి . సి సంఘాల నాయకులు, ఎస్సీ మరియు వివిద విద్యార్థి సంఘాల ప్రతినిదులు జయంతి మహొత్సవాల కు హాజరై ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించగలరు అని ఈ పత్రిక ప్రకటన ద్వారా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్, అన్ని సంఘాల ప్రతినిధులు కలిసి ఈ ఉత్సవాలను విజయ వంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి. విక్టర్ వివిధ బీసీ సంఘాల నాయకులు ఎస్సీ ఎస్టీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**బిచ్కుంద సూర్య**



కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నందు ఈనెల 9 తేదీన జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ కె.అశోక్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ప్లేస్మెంట్ సెల్, రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడే ఈ జాబ్ మేళాలో "ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీలో జూనియర్ ట్రైనీ ఉద్యోగాలకు" ఎంపిక జరుగుతుందని తెలిపారు. కెమిస్ట్రీ ఒక ఆప్షనల్ సబ్జెక్టుగా చదివి 2021, 2022 ,2023, 2024 లలో బీఎస్సీ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈ ఉద్యోగాలకు అర్హులు అన్నారు. ప్రస్తుతం బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా హాజరు కావచ్చు అని తెలిపారు. అర్హత కల విద్యార్థులు ఈనెల 9న ఉదయం 10 గంటలకు బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో జరిగే జాబ్ మేళాకు హాజరుకావాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని బిచ్కుంద, జుక్కల్,మద్నూర్ ప్రాంత పరిధిలోని సైన్స్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మాగి లో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన చికోటి జయ ప్రదీప్

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని మాగి గ్రామంలో సిసి రోడ్డు పను లను జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకోటి జయ ప్రదీప్ సోమవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యకర్తలు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాగి గ్రామంలో 5 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ ఎంపీ నిధుల కింద మూడు కోట్ల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు జుక్కల్ నియోజకవర్గం లోని నిజాంసాగర్ మండలానికి 40 లక్షలు, మహమ్మద్ నగర్ మండలానికి 20 లక్షలు, పిట్లం మండలానికి 50 లక్షలు, పెద్దకొడప్గల్ మండలానికి 20 లక్షలు బిచ్కుంద మండలానికి 65 లక్షలు జుక్కల్ మండలానికి 40 లక్షలు, మద్నూర్ మండలానికి 65 లక్షలు రూపాయల నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ నిధులతో నియోజకవర్గంలోని గ్రామాల్లో అవసరమున్న చోట సిసి రోడ్లు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దు

## - ఎల్లారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ జొన్నల రాజు

**సూర్య,లింగంపేట్**



వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ఎల్లారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ జొన్నల రాజు రైతులకు సూచించారు.సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంతంలో లింగంపేట్ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు వరి ధాన్యం విక్రయించాలని అన్నారు.ప్రభుత్వం వరి ధాన్యానికి మంచి గిట్టు బాటు ధర ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అనిల్ కుమార్,సింగిల్విండో చైర్మన్ దేవేందర్ రెడ్డి,సీఈఓ పెంటయ్య,రైతులు కమ్మరి వెంకటేశం,దూరిషెట్టి అశోక్,బాలయ్య,పెంటయ్య, కొనుగోలు కేంద్రం నిర్వాకులు ఆకుల పురుషోత్తం, కొయ్యాల ప్రసాద్, పాల్గొన్నారు.

# బిచ్కుంద మండలంలో కమ్యూనిటీ సెంటర్

**బిచ్కుంద సూర్య**




కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో కమ్యూనిటీ సెంటర్ తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ కామారెడ్డి సహకారంతో బిచ్కుంద మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం రోజున కమిటీ మీడియేషన్ సెంటర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జగడం నరేష్ ప్రారంభించారు. కమ్యూనిటీ మెడిసిన్ సెంటర్ అనగా కుటుంబ సమస్యలు, ఆస్తితగాదాలు ,ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా మండలంలోని ఎలాంటి సివిల్ కేసులు ఉన్న పరిష్కరించే విధంగా మండలానికి నలుగురు కమ్యూనిటీ మెడియేషన్ వాలంటరీలో వజిత్ హుస్సేన్, శైలేష్, రిజ్వానా కస్మి , హు%శీ%డే బసవరాజ్ , నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిచ్కుంద తహసిల్దార్. సబ్ ఇన్స్పెక్టర్ ఎ మోహన్ రెడ్డి, అడ్వకేట్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లిడర్ ఏ విట్టల్ రావు, మల్లేశ్వర్ గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

## - ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**సూర్య నిజాంసాగర్**



రైతులు ఆరుగాలం శ్రమించి కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని మల్లూరు వ్యవసాయ సహకార సంఘం వద్ద సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ప్రారంభించారు, అనంతరం మాగీ గ్రామంలో ఐకెపి డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు తమ పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయనతోపాటు పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, సీనియర్ నాయకులు గుర్రం శ్రీనివాస్, ప్రజా పండరి, మల్లూరు వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షురాలు కళ్యాణి విట్టల్ రెడ్డి, సెక్రటరీ సాయిలు, డైరెక్టర్లు, పిట్లం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజారాం, వెంకటరామిరెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి అమర్ ప్రసాద్, మండల ఐకెపి ఎపిఎం రామ్ నారాయణ గౌడ్, డ్వాక్రా సంఘాల మహిళలు,ఐకెపి సిసి సాయిలు, జగన్, శేఖర్, బొజ్జ అంజయ్య, లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు

# కిరాణం దుకాణాల్లో నాణ్యమైన వస్తువులనే విక్రయించాలి.

## - జిల్లా ఫుడ్ సెక్యూరిటీ అధికారిని సునీత.

**సూర్య , నాగిరెడ్డిపేట్,**



కిరాణాం దుకాణాలలో దుకాణం దారులు నాణ్యమైన సరుకులను విక్రయించాలని , నాణ్యమైన సరుకులు విక్రయించకుంటే అట్టి దుకాణదారులపై కేసులు నమోదు చేస్తామని జిల్లా ఫుడ్ సెక్యూరిటీ అధికారి సునీత తెలి పారు. ఆమె సోమవారం మండల కేంద్రంలోని పలు కిరాణం దుకాణాలలో తనిఖీలు జరిపారు.ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో కిరాణం , తదితర దుకాణాలలో నాణ్యమైన సరుకులను మాత్రమే విక్రయించాలని, నాణ్యతగా లేని వస్తువులను, గడువు దాటిన వస్తువులను విక్రయించకూడదని తెలిపారు. నాణ్యతలేని వస్తువులను విక్రయించిన ట్లయితే అలాంటి దుకాణ దారులపై కేసులు నమోదు చేస్తామని ఆమె తెలిపారు. గత 2024 సంవత్సరంలో శాంపిల్లు సేకరించి 6 కేసులు నమోదు చేసినట్టు, ప్రస్తుతం 2025లో ఇప్పటివరకు ఒక కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం కిరాణా షాపులను తనిఖీలు నిర్వహించగా రాజా రాజేశ్వర్ కిరాణా షాపులో గడువు దాటిన సాంబార్ మసాలా పాకెట్లను, నాసిరకమైన పల్లిలు విక్రయిస్తున్నటు తమ దృష్టికి వచ్చిందన్నారు.తగు చర్యలు తీసుకోంటామని తెలిపారు.

# పాదయాత్ర చేపట్టిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య రెంజల్**



లోక్ సభలో అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై నిరసనగా పాదయాత్ర చేపట్టినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ అన్నారు.రెంజల్ మండలంలోని నీలా గ్రామ శివారు నుండి పేపర్ మిల్, కందకుర్తి గ్రామం వరకు పాదయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జై భీమ్.. జై బాపూ... జై సంవిధాన్ నినాదంతో మండల కాంగ్రెస్ నాయకులతో పాదయాత్ర చేపడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ మరియు బిజెపి పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు చేయటం జరుగుతుందన్నారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఇన్చార్జి సుమన్, డైరెక్టర్జ్ అంజయ్య, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్ రాజు,బోధన యూత్ అధ్యక్షులు కార్తీక్ ,మండల అధ్యక్షులు కిరణ్, మండల కాంగ్రెస్ నాయకులు సాయరెడ్డి, జావిద్, ధనుంజయ్, గయ్యాసోద్దిన్, గంగ కృష్ణ, ఓడ్డెక్క మోహన్, లచ్చచర్ నితిన్, సిరాజ్, అజ్మత్, పురుకాన్, ముజాహిద్, గంగా కిషన్, సాయిలు, రామచందర్, విజయ్, పోశెట్టి,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్..

**సూర్య రాజంపేట**




రాజంపేట మండల కేంద్రంలో సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో మండల కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఎమ్మార్వో సతీష్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. కామారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి ఎల్. దశరథ్ మాట్లాడుతూ, ఇళ్లకు హక్కులేని నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలని, భూమి ఉన్న వారికి ఐదు లక్షల రుణం ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలన్నారు. అలాగే, కొత్తగా పెన్షన్లు ప్రారంభించాలన్నడారు. భూమి సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు, పాస్‌బుక్స్ మంజూరు చేయాలని, భూమిలేని పేదలకు భూములు ఇవ్వాలని, రేషన్ కార్డులు లేని వారికి షరతులు లేకుండా కార్డులు ఇవ్వాలని, గృహలక్ష్మి, బీడీ కార్మిక మహిళలకు పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజంపేట మండలంలోని 575, 576, 577 సర్వే నెంబర్ల భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, ఆయా భూములను పేదలకు ఇవ్వాలని, ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి. బాలరాజ్, బత్తుల ఈశ్వర్, జి. హనుమాన్లు, శ్యామల, రాజేశ్వరి, అంజమ్మ, మంజుల, శబానా బేగం, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మండల పరిధిలో ముచ్కూర్ సొసైటీ,ఐకెపి ఆధ్వర్యంలో ముచ్కూర్, పల్లికొండ,బాచన్ పల్లి, పిప్రి, రాహత్ నగర్,గోను గొప్పుల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముచ్కూర్ సొసైటీ చైర్మన్ బంగ్లా దేవేందర్,కాంగ్రెస్ నాయకులు బొదిరే స్వామి,జె.జె నర్సయ్య,కోరడి రాజు,అనంత్ రావ్,కన్నె సురేందర్,కోరడి లింబాద్రి, ఐకెపి సిబ్బందితో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడు తూ%ఔ%కొనుగోలు కేంద్రాన్ని రైతులు అందరూ వినియోగించుకోవాలని అన్నారు. దళారులకు ధాన్యాన్ని అమ్మకూడదని వివరించారు. అలాగే ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్ కు రూ. 2,320,కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ. 2,300 ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.కాబట్టి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,రైతులు ధాన్యం అమ్మిన తర్వాత సెంటర్ నిర్వాహకులకు ఆధార్ కార్డ్,బ్యాంక్ పాస్ బుక్,పట్టాదర్ పాస్ బుక్ అందజేయాలని తెలిపారు.అలాగే రైతులు 17% తేమ ఉన్న వడ్లను మాత్రమే కేంద్రానికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు గంగారెడ్డి, సొసైటీ డైరెక్టర్లు గాండ్ల బాలయ్య,ఈదపు శ్రీనివాస్, లావణ్య అశోక్,ఓడ్యల లక్ష్మణ్,బంగ్లా లక్ష్మీ,నర్స గౌడ్,ఆయా గ్రామాల రైతులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మాచారెడ్డి లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్‌లో పాల్గొన్న ప్రభుత్వ సలహాధారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి,జిల్లా ప్రతినిధి 25**

కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండలం లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ జై బాపు . జై భీమ్. జై సంవిధాన్. ప్రచారం ప్రారంభించి మాచారెడ్డి గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టి అనంతరం షబ్బీర్ అలీ ఫంక్షన్ హాల్ లో సభ నిర్వహించారు. ఈకార్యక్రమంలో కామారెడ్డి ఇంచార్జ్ కత్తి వెంకటస్వామి కూడా పాల్గొన్నారు. జై బాపు. జై భీమ్. జై సంవిధాన్ అభియాన్. కార్యక్రమాన్ని ప్రతిజ్ఞ బూని వార్డులో ఈంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్ అలీ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్. జై సంవిధాన్ . అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిందని,ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అంబేద్కర్‌ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లు



ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేయడానికే ఈ కార్యక్రమం చేపట్టాం ప్రతి వాడవాడలో ఇంటింటికి మన రాజ్యాంగ అవశ్యకతను తెలుపుతూ మహాత్మా గాంధీ. అంబేద్కర్ . రాజ్యాంగాన్ని .చేత పట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరకంగా నిరసనలు తెలిపి ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నాం.గాంధేయ మార్గంలో ఊరురా పాదయాత్ర లో జాతీయ జెండా తో మహాత్మా గాంధీ చిత్ర పటం అంబేద్కర్ చిత్రపటం భారత రాజ్యాంగం ప్రదర్శించి నిరసన వ్యక్తం చేస్తున్నాం.రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే దేశమనగడ సాధ్యం అన్నారు.కేంద్రంలోని బిజెపి రాజ్యాంగ విలువలను కాలరాస్తూ మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తుందన్నారు. మతవాదుల నుండి దేశాన్ని కాపాడుకోవాలంటే మరోసారి గాందేయ మార్గంలో జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ అభియాన్. పేరుతో గ్రామ గ్రామాన పాదయాత్రలు చేపట్టి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**- గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు.**

అంబేద్కర్ గొప్పతనాన్ని చాటి చెప్పి మన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి అని కార్యక్రమంలో పాల్గొన్న వాళ్ళందరూ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కత్తి వెంకటస్వామి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు పిసిసి నాయకులు లోయలపల్లి నర్సింగరావు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఇలియాస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్రకరణ్ రెడ్డి రాజు పండ్లరాజు, మరి శ్రీనివాస్ గుడుగుల శ్రీనివాస్, రమేష్ గౌడ్, దేవరాజ్ గౌడ్ సందీప్ లక్కపని గంగాధర్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో శౌచలయం ఏర్పాటు

**సూర్య మాక్లూర్ 01**

ఆలూరు మండలంలోని గుత్ప జడ్పీహేచ్ఎస్ పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో బాలికల నూతన శోచాలయాల ప్రారంభోత్సవ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించినటువంటి బాలికల శోచాలయాలు, హ్యాండ్ వాష్ స్టేషనుల ఆవిష్కరణ కార్యక్రమం ఈరోజు ఏర్పాటు చేసినట్లు క్లబ్ అధ్యక్షులు బిరెల్లి విజయ రావు తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్,నిజామాబాద్ రోటరీ సర్వీస్ ట్రస్ట్, గుత్ప గ్రామ సేవా కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నూతనంగా అత్యాధునిక హంగులతో నిర్మించినటువంటి బాలికల షోచాలయాలు ,హ్యాండ్ వాష్ స్టేషన్లను ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు.ఈ కార్యక్రమానికి అతిథిగా నిజామాబాద్ రోటరీ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ వి ప్రకాష్ మెటల్ అలాగే ప్రత్యేక అతిథిలుగా




ఆలూరు ఎంపీడీవో గంగాధర్,మాక్లూర్ ఎంఈఓ సత్యనారాయణ,ఆలూరు ఎంఈవో నరేందర్,లు హాజరై ఘనంగా అత్యాధునిక హంగులతో నిర్మించినటువంటి బాలికల శౌచాలయాలను ప్రారంభించడం జరిగినది. మొదటగా వేద ప్రకాష్ మిట్టల్ గారు శిలాఫలకం ఆవిష్కరింపజేసి అనంతరం షోచాలాయ భవనాలను ఆవిష్కరించారు. తదనంతరం అందరూ కలిసి పర్యావరణ పరిరక్షణలో భాగంగా నూతన అధ్యయనంగా మొక్కలను నాటడం జరిగినది.ఈ సందర్భంగా అతిథులుగా హాజరైనటువంటి వారందరూ కలిసి మాట్లాడుతూ దాదాపు రూ.3.5 లక్షలకు పైగా వెచ్చించి నూతన షోచాలాయ నిర్మాణాము జిల్లాలోనే అత్యాధునిక హంగులతో ఏర్పాటు చేసినటువంటిదిగా గుర్తించామని దీనికి రోటరీ క్లబ్ వారికి అభినందనలు తెలిపారు. అందరూ కలిసి బాలికల భవిష్యత్తుకై నూతన అధ్యయానంగా షోచాలయ నిర్మాణాలు విద్యార్థినిలకు అంకితం చేశారు.రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ కార్యదర్శి రేకులపల్లి గంగారెడ్డి యొక్క కృషి ఫలితమే ఈ నిర్మాణమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పి శ్రీనివాసరావు, భరత్ పటేల్,జ్ఞాన ప్రకాష్, బాబురావు,పార్సిరాజేశ్వర్, నర్సింగ్ రావు,డీఈఓ ప్రతినిధులు శ్రీధర్ రెడ్డి,ఆర్గనైజర్ ఓడ్డేనా,అనిల్,గ్రామ కమిటీ సభ్యులు,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్,హెచ్ఎం దృపతి కుమార్,సిబ్బంది విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సన్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, ఫించన్లు మంజూరు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (73) ఫిర్యాదులు పలు శాఖలకు చెందినవి అందాయని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో చందర్, ఆర్డీఓ వీణ, పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మంజీరా నీటిలో జారిపడి వ్యక్తి మృతి

**సూర్య నిజాంసాగర్**

మండల కేంద్రానికి సమీపంలో గల చిన్నపూల్ బ్రిడ్జి కింద మంజీరా నీటిలో స్నానానికి వెళ్లి గడ్డం భాగయ్య అనే వ్యక్తి ప్రమాదవశాత్తు నీటిలో జారిపడి మునిగి మృతి చెందినట్లు నిజాంసా ఎస్సై శివకుమార్ సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన ప్రకారం ఆయన కుటుంబీకులు గడ్డం సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# తగాదాలను లీగల్ మిడియేషన్ సెంటర్లో సత్వరమే పరిష్కరించుకోవచ్చు

**- ఎస్సై వెంకట్రావు**

**సూర్య,లింగంపేట్**

ప్రజల్లో ఏర్పడిన తగాదాలను లీగల్ మిడియేషన్ సెంటర్లో పరిష్కరించుకోవచ్చు అని లింగంపేట ఎస్సై వెంకట్రావు అన్నారు.ఆయన సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో కమ్యూనిటీ లీగల్ మిడిటేషన్ సెంటర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు న్యూఢిల్లీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ హైదరాబాద్ వారి ఆదేశానుసారం జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సూచనల మేరకు మండల కేంద్రంలో కమ్యూనిటీ మీడియేషన్ లీగల్ సెంటర్ ను ఏర్పాటు చేశారు.ఈ సెంటర్లో ప్రజల్లో ఏర్పడిన తగాదాలు వివిధ రకాల సమస్యలు ప్రజలు నేరుగా వచ్చి సెంటర్లో సభ్యులకు వివరించాలన్నారు. సకాలంలో సభ్యులు సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా ఇరువురికి అవగాహన కల్పించి నచ్చ చెప్తారని తెలిపారు.ఒకవేళ సమస్యను ఇరువురు అంగీకరించుకుంటే బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చా అన్నారు. ప్రతి చిన్న విషయము పోలీస్ స్టేషన్కు తీసుకు రాకుండా పరిష్కరించు కోవాలన్నారు. మండలంలోని 41 గ్రామపంచాయతీ పరిధిలో ఈ కమిటీ పని చేసిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ మనహరి,ఈవో శ్రవణ్ కుమార్,దూరిశెట్టి అశోక్,శ్రీకాంత్,రాజరాం బాలరాజ్,రాములు, మునీర్ సిబ్బంది పాల్గొన్నారు.



# హైవే డ్రైనేజీ వ్యర్థాల వల్ల జగ్గని చెరువులో నీళ్లు కలుషితం కాకుండా చూడండి

**- తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన నాగిరెడ్డిపేట గ్రామస్తులు**

**సూర్య, నాగిరెడ్డిపేట్**

హైవే డ్రైనేజ్ వ్యర్థాల వల్ల మండలంలోని నాగిరెడ్డిపేట జగ్గం చెరువులో నీరు కలుషితం కాకుండా చూడాలని కోరుతూ సోమవారం నాగిరెడ్డిపేట గ్రామస్తులు స్థానిక తాసిల్దార్ శ్రీనివాస్ రావు కు వినతి పత్రం అందజేశారు.సహజ వనరులైన పోచారం కెనాల్ నీరు పారే కాలువలో గోపాల్ పెట్ గ్రామానికి చెందిన హైవే రోడ్డు ఇరువైపులా ఉన్న డ్రైనేజ్ నీరు,మలవిసర్జన వ్యర్థాలు,నివాస గృహాల యొక్క మురికి నీరు నాగిరెడ్డిపేట్ ప్రధాన వనరులైన జగ్గని చెరువులో వదలడం వల్ల జీవనాధారణమైన చేపలు పట్టేవారు,బట్టలు ఉతికేవారికి మరియు జంతువులకు,పశువులకు పంటలకు డ్రైనేజ్ విడుదల వల్ల ప్రజలకు విష జ్వరాలు స్తంభిస్తాయని,పాడి పంటలకు నష్టం వాటిల్లుతుందని హైవే డ్రైనేజీ వ్యర్థాలు మురికి నీరు పోచారం ప్రధాన కాలువలో కాలువకుండా ఆపాలని,భవిష్యత్తులో జరగబోయే నీటి కాలుష్యానికి ప్రాణ నష్టాన్ని నివారించాలని కోరుతూ నాగిరెడ్డిపేట గ్రామస్తులు సోమవారం తాసిల్దార్ శ్రీనివాస్ రావు కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బలరాం,రాజు, తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని అచ్చంపేట్ వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార సంఘ చైర్మన్ నరసింహ రెడ్డి, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. సహకార సంఘం పరిధిలోని అచ్చంపేట్, ఆరేడు, బ్రాహ్మణపల్లి వెలగనూరు, మంగళూరు, గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ ఉపాధ్యక్షులు గుమస్తా శ్రీనివాస్, సహకార సంఘ కార్యదర్శి సంగమేశ్వర్ గౌడ్, సత్యనారాయణ, బంగ్లా ప్రవీణ్, లక్ష్మయ్య, మంద బలరాం, గౌరయ్య, రామకృష్ణ,కృష్ణ లతోపాటు ఆయా గ్రామాల రైతులు, పాల్గొన్నారు

# రాజీవ్ యువశక్తి దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలి

**సూర్య వేల్పూర్**

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన రాజీవ్ శక్తి పథకం కొరకై ఆన్లైన్ ద్వారా అప్లై చేసిన లబ్ధిదారులు దరఖాస్తు ఫారాలను వేల్పూర్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో మూడు సెట్లు అందించవలసిందిగా ఎంపీడీవో బాలకిషన్ తెలిపారు. కావున దరఖాస్తుదారులు ఇట్టి విషయాన్ని గమనించవలసిందిగా కోరారు.

# పెరిగిన గ్యాస్ సిలండర్ ధర

**సూర్య - మోపాల్,**

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ వినియోగ దారులకు షాక్ ఇచ్చింది. వంట గ్యాస్ పై రూ. 50 చొప్పున పెంచు తున్నట్లు ప్రకటించింది. రేపటి నుండి అమల్లోకి వస్తుందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హార్దిప్ సింగ్ ప్రకటించారు. సోమవారం ఆయన ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు. గ్యాస్ కనెక్సన్ దారులకు కూడ ఈ పెంపు వర్తిస్తుందని ఆయన చెప్పారు. ప్రస్తుతం సిలిండర్ ధర రూ. 803ఉండగా ఇప్పుడది రూ. 853కు చేరనుంది. అలాగే ఉజ్వల గ్యాస్ కనెక్షన్ దారులకు 503 వసూల్ చేస్తుండగా, ఇక నుంచి రూ. 553 చొప్పున వసూల్ చేస్తున్నారు.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వంట గ్యాస్ ధర పెంచడం ఇదే తొలిసారి గతంలో కేంద్రం రూ 500ఉన్న సిలిండర్ రూ. 900లకు పైగా పెంచినారు.

# కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన సిపిఐ ఎంఎల్ నాయకులు

**- మత ఫాసీజంతో దేశంలో ప్రమాదకర పరిస్థితులు**

**- ఏప్రిల్ 08 న మత ఫాసిజానికి వ్యతిరేకంగా "జాతీయ నిరసనదినం" పాటిద్దాం.**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పీ. రామకృష్ణ పిలుపు మత ఫాసీజంతో దేశంలో ప్రమాదకర పరిస్థితులునెల కొన్నాయి అని,ఏప్రిల్ 08 న మత ఫాసిజానికి వ్యతిరేకంగా "జాతీయ నిరసనదినం" పాటిద్దాం అని . సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పీ.రామకృష్ణ పిలుపును ఇచ్చారు. సోమవారం నాడు సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ జాతీయ కమిటీ పిలుపు మేరకు కామారెడ్డి జిల్లా కేంద్రం లో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఆతరువాత జిల్లా కలెక్టర్ కు డిమాండ్స్ తో కూడిన మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పీ.రామకృష్ణ మాట్లాడుతు: మన దేశం ప్రజాస్వామిక, సౌమ్యవాద దేశం అని ఇక్కడ విభిన్న మతాలు విభిన్న జాతులు కలిసి జీవిస్తున్న ప్రత్యేకమైన దేశం అన్నారు. అయితే గత కొంతకాలంగా మత ఫాసిజం దేశంలో పెరిగిపోయి పలు మతాల మధ్య ఘర్షణ వాతావరణం, మతోన్మాద చర్యలు పెరిగిపోతున్నాయన్నారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించలేని పరిస్థితి ఏర్పడిందనీ



ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో విద్యకుంటూ బడిందని, నిత్యవసరకుల ధరలు ఆకాశన్నంటాయని, నిరుద్యోగం విలియాతా ఒడవం చేస్తుందన్నారు . అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ పతన స్థాయికి చేరి తీవ్రమైన ద్రవయోల్బణం నెలకొన్నదని, స్వామినాథన్ కమిషన్ సిపరాసుల్ని కేంద్రం తుంగలో తొక్కి అమలు చేయడం లేదన్నారు. ఈ పరిస్థితులు చూస్తే సామాన్యుడు బతకలేని స్థితి నెలకొన్నదని, దినదిన గండముగా బతుకు వెల్లదీసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇట్టి సమస్యలను పరిష్కరించ డంలో విఫలమైన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రత్యమ్యాయంగా ప్రజల పక్కదారి పట్టించడానికి మత ఘర్షణలు మతోన్మాద చర్యలు తీవ్రతరం చేశారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం మతోన్మాదా పాసిజం పెరిగేలాగా మతోన్మాదులు మత ఘర్షణలు సృష్టిస్తున్నారన్నారు. వీటికి వ్యతిరేకంగా దేశంలో అనేక కమ్యూనిస్టులు, ప్రజాస్వామిక వాదులు, లౌకిక శక్తులు ప్రజల్ని చైతన్యం చేస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలు నిర్మిస్తున్నాయన్నారు. రైతాంగం పెద్దఎత్తున పోరాడుతున్నందున వారి సమస్యలను మానవత వ్యంతో అలోచించి పరిష్కారించాలని కోరుతున్నాం అన్నారు.తమతో మనవి చేయునది ఏమనగా దేశంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించుటకు ప్రత్యేక దృష్టి సారించాలని, మతసామరస్యం పెరిగి ప్రజలు సోదరా భావంతో మెలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మత ఫాసీజంకు వ్యతిరేకంగా, దేశవ్యాపిత నిరసనలకు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఏప్రిల్ 08 ని "నిరసనడే"గా నిర్వహిస్తున్నది. అందులో భాగంగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గోని నిరసనలు,ఆందోళనలను విజవంతం చేయాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో %ఖజ×% రాష్ట్ర నాయకులు ఆర్. రమేష్, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు జి.పరమేష్, జి.సురేష్, పీ.ప్రకాష్, బి. కిశోర్, ఎం. అనిస్, ఏ.ఐ. యు. కే. ఎస్ నాయకులు ఎస్. కిశోర్, ఏ.అంబన్న పివైఎల్ నాయకులు ఏ.రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన గ్యాస్ సిలండర్ ధర

**సూర్య - మోపాల్,**



కేంద్ర ప్రభుత్వం గ్యాస్ వినియోగ దారులకు షాక్ ఇచ్చింది. వంట గ్యాస్ పై రూ. 50 చొప్పున పెంచు తున్నట్లు ప్రకటించింది. రేపటి నుండి అమల్లోకి వస్తుందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హార్దిప్ సింగ్ ప్రకటించారు. సోమవారం ఆయన ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు. గ్యాస్ కనెక్సన్ దారులకు కూడ ఈ పెంపు వర్తిస్తుందని ఆయన చెప్పారు. ప్రస్తుతం సిలిండర్ ధర రూ. 803ఉండగా ఇప్పుడది రూ. 853కు చేరనుంది. అలాగే ఉజ్వల గ్యాస్ కనెక్షన్ దారులకు 503 వసూల్ చేస్తుండగా, ఇక నుంచి రూ. 553 చొప్పున వసూల్ చేస్తున్నారు.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వంట గ్యాస్ ధర పెంచడం ఇదే తొలిసారి గతంలో కేంద్రం రూ 500ఉన్న సిలిండర్ రూ. 900లకు పైగా పెంచినారు. అయితే పార్లమెంట్ ఎన్నికలకు ముందు కేంద్రం సిలిండర్ ధరలను సవరించలేదు.కొన్ని నెలల నుంచి స్థిరంగా ఉన్న సిలిండర్ ధరను పెంచుతున్నట్లు ప్రకటించింది.

## తగాదాలను లీగల్ మిడియేషన్ సెంటర్లో సత్వరమే పరిష్కరించు కోవచ్చు

**- ఎస్సై వెంకట్రావు**

**సూర్య,లింగంపేట్**



ప్రజల్లో ఏర్పడిన తగాదాలను లీగల్ మిడియేషన్ సెంటర్లో పరిష్కరించుకోవచ్చు అని లింగంపేట ఎస్సై వెంకట్రావు అన్నారు.ఆయన సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో కమ్యూనిటీ లీగల్ మిడిటేషన్ సెంటర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు న్యూఢిల్లీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ హైదరాబాద్ వారి ఆదేశానుసారం జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సూచనల మేరకు మండల కేంద్రంలో కమ్యూనిటీ మీడియేషన్ లీగల్ సెంటర్ ను ఏర్పాటు చేశారు.ఈ సెంటర్లో ప్రజల్లో ఏర్పడిన తగాదాలు వివిధ రకాల సమస్యలు ప్రజలు నేరుగా వచ్చి సెంటర్లో సభ్యులకు వివరించాలన్నారు. సకాలంలో సభ్యులు సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా ఇరువురికి అవగాహన కల్పించి నచ్చ చెప్తారని తెలిపారు.ఒకవేళ సమస్యను ఇరువురు అంగీకరించుకుంటే బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చా అన్నారు. ప్రతి చిన్న విషయము పోలీస్ స్టేషన్కు తీసుకు రాకుండా పరిష్కరించు కోవాలన్నారు.మండలంలోని 41 గ్రామపంచాయతీ పరిధిలో ఈ కమిటీ పని చేసిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ మనహరి,ఈవో శ్రవణ్ కుమార్,దూరిశెట్టి అశోక్,శ్రీకాంత్,రాజరాం బాలరాజ్,రాములు, మునీర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు, వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్

**సూర్య,ఎల్లారెడ్డి**



ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించబడిన సన్న రకాల అన్నిటికీ బోనస్ ఇస్తామని కాంగ్రెస్ సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్,, సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు , మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి ల ఆధ్వర్యంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం స్థానిక గండి మాసనీ పెట్ లో ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించబడిన సన్న రకాల అన్నిటికీ బోనస్ ఇస్తామని అన్నారు. ఆర్డిఓ మాన్నె ప్రభాకర్ తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో మొట్టమొదట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని అన్నారు. వరి పంట పండించడంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ ముందుందని, అంతేకాకుండా దిగుబడి అధికంగా తీయగల సత్తా ఉన్న రైతులు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఉన్నారని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి మాట్లాడారురైతులు ధాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రస్తుతం రూ.1,900 ధరతో దళారులు కొనుగోలు చేస్తున్నారని, ప్రభుత్వం రూ. 2,320 రూపాయల మద్దతు ధరను కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమం లో ఆర్డీవో మన్నే ప్రభాకర్ సొసైటీ డైరెక్టర్ నాగం గోపికృష్ణ మర్రి ప్రకాష్, సుఖేందర్ రెడ్డి, గాదె తిరుపతి, మాసంపల్లి రాజు, నాగం అంజయ్య, సొసైటీ కార్యదర్శి విశ్వనాథం, మరి సిబ్బంది సత్యం దాసు తదితరులు పాల్గొన్నారు

## డంపింగ్ యార్డు లో మంటలు.

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ నగర శివారులోని నాగారంలో ఉన్న డంపింగ్ యార్డులో మళ్ళీ మంటలు చెలరేగాయి పది రోజుల క్రితమే యార్డులో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టగా రెండెకరాల పైగా తగలబడి పోయింది. మళ్ళీ ఆదివారం రాత్రి సైతం భారీ ఎత్తున యార్డ్ లో మంటలు అంటుకున్నాయి. ఎండలు మండి మండి పోతుండడంతో మంటలు వేగంగా యార్డ్ అంతట వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు అర్పుతున్నారు. కానీ సోమవారం మధ్యాహ్నం వరకు యార్డులో దట్టమైన పొగ అలుముకుంది. సుమారు 18 నుంచి 20 ఎకరాల విస్తీర్ణములో డంపింగ్ యార్డ్ విస్తరించి ఉంది. ఇరవై రోజుల్లో రెండు సార్లు మంటలు చెలరేగడం కల కలం సృష్టించింది. గిట్టని వారే ఈ పని చేసి ఉంటారని స్థానికులు అను కుంటున్నారు.

## అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన పోచారం

**సూర్య -బాన్సువాడ**




బాన్సువాడ పట్టణంలోని తాడ్కోల్ చౌరస్తా వద్ద నాగుల గామ గిర్మయ్య జ్ఞాపకార్థం నాగులగామ వెంకన్న గుప్తా ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని సోమవారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యుడు పోచారం శ్రీనివాసరెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రతి సంవత్సరం మాదిరిగా ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినిందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలోకి మైనార్టీ

**సూర్య- బాన్సువాడ**



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలోని బస్వాయిపల్లి గ్రామానికి చెందిన మైనారిటీ సోదరుడు సమీర్ బిజెపి తీర్థం పుచ్చుకున్నారు సోమవారం బిజెపి మండల అధ్యక్షులు సున్నం సాయిలు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. కార్యక్రమంలో భాగంగా సున్నం సాయిలు పార్టీ కండువా కప్పి అతనికి సాదరంగా ఆహ్వానించారు . ఈ సందర్భంగా సమీర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, నరేంద్ర మోడీ నాయకత్వం, వారు అనుసరించే విధానాలకు ఆకర్షితుడినై బిజెపి పార్టీలో సభ్యుడిగా చేరానన్నారు. భవిష్యత్తులో నాలాంటి ఎంతో మంది యువకులు భారతీయ జనతా పార్టీలో చేరడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. యువకులందర్నీ సంఘటితం చేసి పార్టీ బలోపేతానికి పాటుపడతానన్నారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మేకల రాములు, శక్తి కేంద్రం ఇంచార్జ్ గంగాధర్ గుప్తా, బూత్ అధ్యక్షులు కందిపెద్ద మల్లేష్, ఉల్లెంగ గోపి, పవన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోదాం నిర్మాణానికి శంకుస్థాపన

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం లక్కోర గ్రామంలో రైతులకు అవసరాల దృష్ట్యా 100 మెట్రిక్ టన్నుల గోదామును నిర్మించడానికి డిసిసిబి చైర్మన్ శంకుస్థాపన చేశారు. గోదాం నిర్మాణానికి 9 లక్షల రూపాయలు నిధులు మంజూరైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్లు భూమన్న, శంకర్, సొసైటీ వైస్ చైర్మన్ శ్రీధర్, సొసైటీ డైరెక్టర్, లక్కోరా వి డి సి సభ్యులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, ఫింఛన్లు మంజూరు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (73) ఫిర్యాదులు పలు శాఖలకు చెందినవి అందాయని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో చందర్, ఆర్డీఓ వీణ, పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మంజీరా నీటిలో జారిపడి వ్యక్తి మృతి

**సూర్య నిజాంసాగర్**



మండల కేంద్రానికి సమీపంలో గల చిన్నపూల్ బ్రిడ్జి కింద మంజీరా నీటిలో స్నానానికి వెళ్లి గడ్డం భాగయ్య అనే వ్యక్తి ప్రమాదవశాత్తు నీటిలో జారిపడి మునిగి మృతి చెందినట్లు నిజాంసా ఎస్సై శివకుమార్ సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన ప్రకారం ఆయన కుటుంబీకులు గడ్డం సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.